## శ్రీకాళహస్తీశ్వరాలయంలో రష్యావాసుల పూజలు

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాం చిన శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి ప్రపంచ దేశాల నుంచి భక్తులు వచ్చి కాలసర్పదేష పూజలు జరిపించుకుం టున్నారు. బుధవారం రష్యావాసు లు పాల్గొని పూజలు జరిపించుకు న్నారు. రష్యా నుంచి ఓ బృందం దర్శనాలకు వచ్చి రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్‌రెడ్డి వెంటనే ఎపిఆర్ఓ శ్రీనాధ్‌కు ఆదేశిస్తూ ఏర్పాట్లు చేయించారు. వారికి రూ.750ల టిక్కెట్లు కొనుగోలు చేసి 12 మంది పూజలు జరిపించుకున్నారు.






## తిరుపతి మున్సిపల్ డిసిపిగా దేవికుమారి

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 30, ప్రభాతవార్త

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా దేవి కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మొదట కమిషనర్ అనుపమ అంజలిని కలిసి బాధ్యతలు స్వీకరించారు. అనంతపురంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్‌గా విధులు నిర్వహిస్తున్న దేవి కుమారి బదిలీపై తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిసిపిగా రావడం జరిగింది. గతంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిసిపిగా పని చేసిన అనుభవంతో టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పటిష్టం చేసి తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తానని దేవి కుమారి తెలిపారు.







రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా మంత్రి పెద్దిరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి

# పదిరోజుల వైకుంఠద్వార దర్శనం

**బ్రహ్మోత్సవ బహుమానం రూ.14వేలు, రూ.6,850 -తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.3.75కోట్లు -బాలాజీనగర్ అభివృద్ధిపనులకు రూ.3.70కోట్లు -తిరుపతిలో జనవరి 1నుంచి వైకుంఠద్వార దర్శనం టోకెన్లు :టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు**

తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగవైకుంఠవాసుడు కొలువైన ఆనందనిలయంలోని వైకుంఠద్వారాలను 2023 జనవరి 2నుంచి పదిరోజులపాటు తెరచివుంచి దర్శనం చేయించేందుకు టిటిడి నిర్ణయించింది. గత సంవత్సరం లాగే రానున్న జనవరిలో సామాన్యభక్తులకు పెద్దసంఖ్యలో వైకుంఠద్వార దర్శనం చేయించేందుకు ఏర్పాట్లుచేపడతారు. బుధవారం సాయంత్రంఅన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, టిటిడిఇఓ ఏవి ధర్మారెడ్డితో కలసి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి బోర్డు తీర్మానాలను మీడియాకు వెల్లడించారు. తిరుమల ఆలయంలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం ప్రారంభించనున్నారు. యధావిధిగా భక్తులను అనుమతించి వెంకన్న దర్శనం కల్పిస్తారు. అలిపిరి వద్ద స్పిరిచ్చువల్‌సిటీ నిర్మాణపనులకు డిజైన్లు ఖరారుచేశారు.త్వరలో మొదటిదశ టెండర్లు పిలవనున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.టిటిడి శాశ్వత ఉద్యోగులకు 14వేల రూపాయలు, కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 6,850 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించేందుకు ఆమోదించారు. తిరుమలలోని నందకం విశ్రాంతి గృహంలో ఫర్నీచర్ కొనుగోలుకు 2.95కోట్లు రూపాయలు మంజూరుచేశారు. తిరుమల బాలాజీనగర్‌లో అంతర్గతరోడ్లు, పార్కింగ్‌ప్రదేశం, మురుగుకాల్వల నిర్మాణానికి 3.70కోట్లు రూపాయలు మంజూరుచేశారు. తిరుమల పద్మావతి విశ్రాంతి గృహం వద్ద గదుల ఆధునీకరణ ఇతర అభివృద్ధి పనులకు 3.80కోట్లు రూపాయలు మంజూరు. తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయం అభివృద్ధికి టిటిడి వాటాగా 3.75కోట్లు మంజూరుచేశారు. టిటిడి ఆస్పత్రులు,డిస్పెన్సరీలకు మందుల కొనుగోలుకు 2.56కోట్లు, సర్జికల్ సామాగ్రి కొనుగోలుకు 36లక్షలు మంజూరు. తిరుపతి స్విమ్స్ఆస్పత్రిలో బాలుర హాస్టల్‌భవనంలో అదనపు అంతస్తు నిర్మాణానికి 3.35కోట్లు మంజూరు. తిరుమల రెండోఘాట్‌లో రక్షణగోడ నిర్మాణానికి 9.05కోట్లరూపాయలతో టెండర్ ఆమోదించారు.తిరుపతి స్థానికులకు మాత్రమే జనవరి 2నుంచి 11వరకు రోజుకు 50వేల లెక్కన 5లక్షల సర్వదర్శనం టోకెన్లు కేటాయించేందుకు ,జనవరి 1న సర్వదర్శనం కౌంటర్లు ప్రారంభిస్తారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



### రిజర్వుడు నియోజకవర్గాలలో

# జగన్ మార్కు పదవులు

తడ, నవంబర్ 30 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా ఏర్పడిన తర్వాత సూళ్లూరుపేట, గూడూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలలో ఇతర సామాజిక వర్గాలకు అధికార పార్టీ పెద్దపీట వేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన మార్కు రాజకీయం చేస్తున్నారు. నియోజకవర్గాలు ఏర్పడిన తర్వాత ఒకటీ రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తప్ప మిగిలిన అన్ని సార్లు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు ఎస్సీలకే రిజర్వు చేశారు. ఈ నియోజకవర్గాలను ఆనుకొని ఉన్న సత్యవేడు, ఈ నియోజకవర్గాలు విస్తరించిన తిరుపతి పార్లమెంటు కూడా ఎస్సీ రిజర్వుడుగానే ఉన్నాయి. దీంతో ఇక్కడి నేతలు ఇతర నియోజక వర్గాలకు వలస వెళ్లడం తప్పలేదు. ఆ విధంగానూ దివంగత మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిలాంటి వారు ఏకంగా ఇతర నియోజకవర్గంలో గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అయ్యారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి లాంటి వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చక్రం తిప్పి పలుదఫాలు మంత్రిగా పనిచేశారు. అది గతం. ఇటీవలి కాలంలో ఈ రెండు నియోజకవర్గాల్లోని ప్రముఖ సామాజికవర్గం నేతలు అంతంతమాత్రమే పదవుల్లో ఉండేవారు. అయితే ప్రస్తుతం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డి సామాజిక వర్గం నేతల పదవులు పెరిగాయి. వారికి ప్రాధాన్యత కలిగిన పదవులు కూడా దక్కుతున్నాయి. ఈ రెండు నియోజక వర్గాల్లోని నేతలకు ఇటీవల ఇచ్చిన వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌ల పదవులు చూస్తే ఇది స్పష్టమవుతుంది. ఏకంగా నలుగురు నేతలకు పార్టీ ఇన్‌ఛార్జ్ పదవులు దక్కాయి.

**ఒక్కసారిగా ఇన్ని పదవులా?**

ఇక్కసారిగా గూడూరు, సూళ్లూరుపేట ప్రాంతాల్లోని రెడ్ల సామాజికవర్గానికి దక్కిన పదవులు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. కొత్త జిల్లా తిరుపతి అధికార పార్టీ అధ్యక్షునిగా వాకాడు మండలానికి చెందిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఎంపిక చేశారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సూళ్లూరుపేట నియోజకవర్గంలోని దొరవారిసత్రం మండలానికి చెందిన దువ్వూరు బాలచంద్రారెడ్డిని, నెల్లూరు సిటీకి గూడూరు ప్రాంతానికి చెందిన యల్లసిరి గోపాల్‌రెడ్డిని, సర్వేపల్లికి గూడూరు మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోడూరు కల్పలతారెడ్డిని, ఉదయగిరికి కోట మండలానికి చెందిన కొడవలూరు ధనంజయరెడ్డిని ఇన్‌ఛార్జ్‌లుగా వైఎస్ జగన్ ప్రకటించారు. ఇప్పటికే గూడూరు నియోజకవర్గం నుంచి ఎంఎల్‌సీ అభ్యర్థులుగా చిల్లకూరు మండలానికి చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కోట మండలానికి చెందిన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని ప్రకటించి ఉన్నారు. ఇక పార్టీ పదవుల్లో గూడూరుకు చెందిన కనుమూరు రవిచంద్రారెడ్డి అధికార ప్రతినిధిగా తన వాణిని వినిపిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎన్‌డీసీసీబీ ఛైర్మన్‌గా పెళ్లకూరు మండలానికి చెందిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కొనసాగుతున్నారు. ఇక కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దివంగత నల్లపరెడ్డి శీనయ్య కుమారుడు కావడం తెలిసిందే. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా ప్రస్తుత ఎంఎల్‌సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి సతీమణిని కొనసాగిస్తున్నారు. మొత్తంమీద ఈ రెండు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో ఎప్పుడూ లేనివిధంగా ఒక సామాజిక వర్గానికి పదవులు కట్టబెట్టడం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు పోతున్నారని పరిశీలకులు అంటున్నారు. పార్టీ పదవులే కాకుండా పలు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ల పదవుల్లోనూ ఇక్కడ ఆ సామాజిక వర్గానికి గతంలోనే కొన్ని అవకాశాలు కల్పించి ఉన్నారు. ముఖ్యంగా వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఎంతో శ్రమించిన దివంగత నేత దబ్బల రాజారెడ్డి కుమారుడు దబ్బల శ్రీమంత్‌రెడ్డి సూళ్లూరుపేట మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నుకోవడానికి స్వయంగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారన్న ప్రచారం ఇప్పటికీ ఉంది.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో దువ్వూరు బాలచంద్రారెడ్డి

# భారీగా ఎర్రచందనం స్వాధీనం

### 44 మంది కూలీలు అరెస్టు





తిరుపతి క్రైం, నవంబర్ 30, ప్రభాతవార్త

భారీ స్థాయిలో ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని 44 మంది కూలీలను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎస్పి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29వ తేది ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాకి సంబంధించిన తిరుపతి జిల్లా ఎస్పికి రాబడిన ఖచ్చితమైన సమాచారం రావడంతో డిఎస్‌పి రామరాజు పర్యవేక్షణలో భాకరాపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తులసిరాం, పుత్తూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.సురేష్ కుమార్‌తో రెండు బృందాలుగా ఏర్పడి వడమాలపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామాంజనేయులు, నారాయణవనం ఎస్ పరమేష్‌నాయక్, కెవిబి పురం ఎస్ఐ సునీల్, పుత్తూరు అర్బన్ ఎస్ఐ వెంకటమోహన్, తిరుపతి ఏఆర్ 4వ బెటాలియన్ ఆర్ఎస్ఐ సుబ్బరాజు, వడమాలపేట పోలీస్ స్టేషన్ సిబ్బందితో వడమాలపేట మండలంలోని వెంగళ్రాజు కండ్రిగ గ్రామం సమీపంలోని తిరుపతి - చెన్నై హైవే పై వున్న శివ శక్తి రాజస్థానీ డాబా వద్ద ఈ నెల 29వ తేదిసాయంత్రం 5 గంటలకు వాహనాలను తనిఖీ చేస్తుండగా తిరుపతి వైపు నుంచి ఒక మారుతీ సుజికీ స్విఫ్ట్ డిజైర్ కారు, భారత్ బన్జ్ ఈచర్ లారీ, అశోక్ లైలాండ్ లారీలు ఒకదాని వెనుక ఒకటి వస్తూ పోలీసులను చూసి వాహనాలలో నుంచి కిందకి దూకి, పారిపోవడానికి ప్రయత్నం చేసే క్రమంలో వారినిపట్టుకోవడానికి ప్రయత్నం చేసే క్రమంలో లారీలలోని వ్యక్తులు పోలీస్ సిబ్బంది పై దాడి చేసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అయినా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 2 డ్రైవర్లు, 42 మంది కూలీలను పట్టుకోగా ఇద్దరు ప్రధాన ముద్దాయిలు అక్కడ నుంచి పారిపోయారు. వారిని పట్టుకుని విచారించగా వారు అందరు కూడా తమిళనాడు రాష్ట్రం, తిరువన్నామలై, వేలూరు పరిసర ప్రాంతాలకు చెందిన ఎర్రకూలీలుగా తేలింది. వారిని పారిపోయిన ప్రధాన ముద్దాయిలు శేషాచలం అడవులకు తీసుకుని వచ్చి ఎర్ర చందనం చెట్లని నరికి చెన్నై, బెంగళూరులోని బడ స్మగ్లర్లకు ఎర్ర చందనం దుంగలను సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారిపై కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు. పారిపోయిన ప్రధాన ముద్దాయిలను పట్టుకోవడానికి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన్నట్లు డిఎస్‌పి రామరాజు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 11 గొడ్డళ్ళు, 32 రంపాలు, ఒక లారీ, మారుతి సుజికి స్విఫ్ట్ డిజైర్, భారత్ బెన్జ్ ఈచెర్ లారీ, 81 ఎర్ర చందనం దుంగలు వాటి బరువు సుమారు 2632 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఇంత భారీ స్థాయిలో ఎర్రచందనం కూలీలను పట్టుకుని దుంగలను స్వాధీనం పరుచుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను ఎస్పి అభినందిస్తూ సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.

### ఉష్ణోగ్రతలు

30/11/2022



- తిరుపతి 28 డిగ్రీలు
- చిత్తూరు 30 డిగ్రీలు
- మదనపల్లి 24 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 29 డిగ్రీలు
- వెంకటగిరి 30 డిగ్రీలు
- గూడూరు 31 డిగ్రీలు

### బంగారం ధరలు

30/11/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,936

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,385

### కోడిగ్రుడ్ల ధరలు

30/11/2022



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

# చిత్తూరు జిల్లాకు ఏపిఎస్‌పి బెటాలియన్ !

**ఎర్రచందనం పరిరక్షణ, ప్రాధాన్యత ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాల భద్రత లక్ష్యం**

ప్రభాతవార్త–తిరుపతి:

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత పోలీసుశాఖ పరంగా ప్రజలకు, ప్రభుత్వ సంపద, ఆస్తులకు ,ప్రముఖ దేవాలయాలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక పోలీసు బలగాలు(ఎపిఎస్‌పి)బెటాలియన్‌ను చిత్తూరు జిల్లాలో చిత్తూరునగరంలో నెలకొల్పేందుకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు రాష్ట్రంలో నూతనంగా నాలుగు ఏపిఎస్‌పి బెటాలియన్లకు అనుమతివ్వగా అందులో చిత్తూరుజిల్లాకు ఒకటి కేటాయించింది. ఇప్పటికే ఉమ్మడి చిత్తూరుజిల్లాలో గతంలో నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఉన్న 9వ బెటాలియన్ సేవలు తిరుపతి, తిరుమలలో వినియోగించుకుంటున్నారు. ఏదేని ప్రముఖ ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనలో భద్రత, అల్లర్లు,అసాంఘిక సంఘటనలు జరిగిన సమయంలో ఆయా ప్రాంతాలక ఈ అదనపు బలగాలను తరలించి అక్కడి పరిస్థితులను సద్దుమణిచేవారు. రాష్ట్రంలో ప్రస్తుతం 8 ఏపిఎస్‌పి బెటాలియన్‌లు ఉన్నాయి. ఇందులో 9వ బెటాలియన్ తిరుపతి జిల్లా వెంకటగిరి, 11వ బెటాలియన్‌కడపజిల్లాలో ఏర్పాటుచేశారు. ఈ బలగాలనే అవసరమైన సమయాల్లో, దేవుళ్ళ ఉత్సవాలకు, అసాంఘిక కార్యకలాపాలు, తీవ్రమైన అల్లర్లు జరిగే సమయాల్లో చిత్తూరు,తిరుపతి ప్రాంతాలకు తరలించి అదనపు భద్రత,శాంతిభద్రతల పరిరక్షణకు నిమగ్నమయ్యేవారు. జిల్లాలో పునర్విభజన తరువాత చిత్తూరు జిల్లానుంచి తిరుపతిని విభజించి తిరుపతి జిల్లా ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలో వెంకటగిరి నెల్లూరు జిల్లానుంచి తిరుపతి జిల్లాపరిధిలోకి చేరింది. తిరుపతి జిల్లాకు 9వ ఏపిఎస్‌పి బెటాలియన్ వెంకటగిరిలో ఉంది. తిరుమల శ్రీవారి ఆలయం పరిసరాల్లో, చుట్టూ ఈ బలగాలు నిఘానేత్రాలతో, ఆయుధాలతో పహరాకాస్తున్నాయి. చిత్తూరుజిల్లాకు సంబంధించి తాజాగా ప్రభుత్వం చిత్తూరుకు మంజూరుచేసింది. ఇందుకు అవసరమైన స్థలాన్ని కూడా పోలీసుశాఖ సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదికలు అందించడంతో నూతనంగా చిత్తూరులోని పోలీసు శిక్షణకేంద్రం(డిటిసి) ప్రాంతంలో 50 ఎకరాలు స్థలంలో ఏపిఎస్‌పి బెటాలియన్ ఏర్పాటు కానుంది. దీనివల్ల చిత్తూరుజిల్లాకు అదనపు పోలీసు బలగాలు సమకూరుతాయి. ఈ ప్రత్యేకమైన ఏపిఎస్‌పి బెటాలియన్‌లో ఎస్‌పి ర్యాంకు అధికారి కమాండెంట్‌గా వ్యవహరిస్తారు. ఆయన నేతృత్వంలో మరొక అదనపు కమాండెంట్ (అడిషనల్ ఎస్పీ హోదా), నలుగురు అసిస్టెంట్ కమాండెంట్‌లు(డిఎస్పీ హోదాలో), 10మంది రిజర్వు ఇన్‌స్పెక్టర్లు , 24మంది రిజర్వు ఎస్ఐలు, 70 మంది ఏఎస్ఐలు, 177మంది హెడ్‌కానిస్టేబుళ్ళు, 630మంది కానిస్టేబుళ్ళు అదనంగా సమకూరుతారు. మొత్తం చిత్తూరు ఏపిఎస్‌పి బెటాలియన్‌లో వెయ్యి మందివరకు ప్రత్యేక పోలీసు సిబ్బంది రానున్నారు. ఈ అదనపు ప్రత్యేక పోలీసు బలగాలను ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ఉన్న పుణ్యక్షేత్రాలు కాణిపాకం, మొగిలితో బాటు తమిళనాడు రాష్ట్ర సరిహద్దుల్లో జిల్లా ఉండటంతో శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘాకు ఉపయోగించుకోనున్నారు.



# పిల్లల చదవుపై పెట్టే ఖర్చు... పిల్లల భవిష్యత్‌కు పెట్టుబడి

**జిల్లాలో జగనన్న విద్యాదీవెన కింద రూ.30.41 కోట్లు జమ**

**తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి**

తిరుపతిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:

పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకుడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి విద్యా దీవెన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా, మదనపల్లి నుండి విద్యాదీవెన పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యాదీవెన పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2021-22 విద్యా సంవత్సరానికి జూలై 22 సెప్టెంబర్ 22 నాలుగోవ త్రైమాసికానికి చెం దిన ఫీజ్ రియంబర్స్‌మెంట్ ఆర్థిక సాయాన్ని 11.02 లక్షల మంది విద్యార్థులకు రూ.694 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ వెంకటరమ ణా రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 2021-22 విద్యాసంవత్సరానికి నాలుగో విడత జగనన్న విద్యాదీవెన ఆర్థిక సాయాన్ని జిల్లాలో 46,798 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు సుమారు రూ.30.41 కోట్ల ముఖ్యమంత్రి జమ చేసారని తెలిపారు. జగనన్న విద్యా దీవెనలో నమోదు చేసే పూర్తి బాధ్యత కళా శాలల యాజమాన్యందే అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులను నమోదు చేయకపోతే జగనన్న విద్యాకానుకను కళాశాల యాజమాన్యం భరించాల్సిందే అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువులపై పెట్టే డబ్బు ఖర్చుకాదని, వారి భవిష్యత్‌కు పునాదని తెలిపారు.



# రూ.5 వేలు పన్ను చెల్లిస్తేనే వ్యాపారం

**- మండలంలో పంచాయతీ కార్యదర్శుల ఆగడాలు**

పాలసముద్రం, నవంబర్ 30 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలో పంచాయతీ కార్యదర్శుల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. దుకాణాలు, హోటళ్ళపై నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో పన్నులు చెల్లించాలని యాజమానులకు హుకుం జారీ చేస్తున్నారు. పంచాయతీల పరిధిలో కొత్తగా దుకాణాలు, హోటళ్ళు ఏర్పాటు చేసుకొనే వారు పంచాయతీలకు కొంత మేరకు పన్ను చెల్లించాల్సి వుంటుంది. కొత్త దుకాణం, హోటల్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నిర్ధేశించిన మొత్తంలో పంచాయతీకు పన్ను చెల్లించి యాజమానులు దుకాణాలు, హోటళ్ళు ఏర్పాటు చేసుకొంటారు. ఒకసారి దుకాణం, హోటళ్ళను ఏర్పాటు చేసుకొంటే పంచాయతీకి ప్రతి ఏడాది నామమాత్రంగా పన్ను చెల్లించాల్సి వుంటుంది. అయితే పాలసముద్రం మండల పరిధిలోని దుకాణాలు, హోటళ్ళకు భారీ మొత్తం పన్ను చెల్లిస్తేనే దుకాణాలు, హోటళ్ళు నిర్వహించుకోవాల్సి వుంటుందని పంచాయతీ కార్యదర్శు లు జూలుం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాలసముద్రంలో ఒక హోటల్ యాజమాని గత ఏడాది పంచాయతీకి వెయ్యి రూపాయలు పన్ను చెల్లించాడు. ఈ ఏడాది హోటల్ నిర్వహణ కింద పన్నుగా 5 వేల రూపాయలు చెల్లిస్తేనే ఇక్కడ హోటల్ వుంటుందని లేకుంటే హోటల్‌ను సీజ్ చేస్తామని కార్యదర్శి స్పష్టం చేయడంతో పాలసముద్రం పరిధిలోని దుకాణదారులు, హోటల్ యాజమానులు భయాందోళనలకు గురవుతున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఇదే పరిస్థితి నెలకొందని, పంచాయతీ కార్యదర్శులపై మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో ఉన్నత అధికారులు పర్యవేక్షణ కరువు కావడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విచారించి చర్యలు: జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీపాలసముద్రంలో పంచాయతీ కార్యదర్శి ఓ దుకాణదారుడు 5 వేల రూపాయల పన్ను చెల్లిస్తేనే దుకాణానికి లైసెన్స్ రెన్యూవల్ అవుతుందని స్పష్టం చేయడంతో ఆ దుకాణదారుడు భయాభ్రాంతులకు గురవుతున్నాడనే విష యం జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ దృష్టికి 'ప్రభాతవార్త' తీసుకురాగా ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకొంటామని ఆమె పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో కొత్తగా ఎవరైనా దుకాణాలు, హోటళ్ళు ఏర్పాటు చేస్తేనే నిబంధనల మేరకు పన్నులు చెల్లించాల్సి వుంటుదని, ఈ మొత్తం పెద్దగా వుండదని ఆమె పేర్కొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:

పంచాయతీ కార్యదర్శులు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి బుధవారం కలెక్టర్ హరినారాయణన్ జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ, డిపిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ షణ్ముగరామ్‌లతో కలిసి అధికారులతో స్వామిత్వ, పారిశుధ్యం, చెత్త నుండి సంపద తయారీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం పారిశుధ్యంపై నూతనంగా అమలు చేస్తున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్‌లపై అవగాహన పెంచుకొని విధులు నిర్వర్తించాలన్నారు. నిబంధనలు సక్రమంగా అమలు చేయకుంటే పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి వుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే స్వామిత్వ సర్వేపై ఇఓఆర్డీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవగాహన ఈ ప్రక్రియపై అవగాహన పెంచుకొని పంచాయతీ కార్యదర్శులను ఈ సర్వేను పక్కాగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి పదిహేను రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయాలని కార్యదర్శులను కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా పైప్‌లైన్ల మరమ్మత్తులు వుంటే సత్వరం చేపట్టి పూర్తి చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్షేత్ర స్థాయిలో వ్యాధులు ప్రబలకుండా పక్కా చర్యలు తీసుకొని ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు నడుంబిగించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఇఓఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిబి నత్తం మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం మృతి

కుప్పంరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని పెద్దబంగారునత్తం పంచాయతీ మాజీ సర్పంచ్ ఎడిఎస్ బాలసుబ్రమణ్యం బుధవారం వేకువజామున మృతి చెందారు. ఈయన గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారు. ఈ నేపథ్యంలోతమస ్వగ్రామంలోమృతిచెందారు. బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈయన మృతి పట్ల వైకాపా నేతలు, కార్యకర్తలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## 3న మున్సిపల్ షాపుల బహిరంగ వేలం : కమీషనర్

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో కుప్పం పట్టణంలో ఉన్న 16 షాపులకు డిసెంబర్ 3న మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం వేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ రవిరెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంఎదుటఉన్న5షాపులు,రాధాకృష్ణరోడ్‌లోఉన్నసచివాలయంవద్దగల11షాపులకువేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు డిసెంబర్ 2వతేది సాయంత్రం 5గంటలలోగా డిపాజిట్ డి.డి.

## సిఎం వైఎస్ జగన్ సభకు ఆర్టీసీ బస్సులు

చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో బుధవారం జరిగిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమానికి చిత్తూరు జిల్లా నుండి భారీగా ఆర్టీసీ బస్సులు తరలివెళ్ళాయి. చిత్తూరు ఆర్టీసీ డిపిటిఓ పరిధిలోని చిత్తూరు-1, చిత్తూరు-2, పలమనేరు, పుంగనూరు, కుప్పం ఆర్టీసీ డిపోల నుండి 120 బస్సుల వరకు మదనపల్లిలో జరిగే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయడానికి జనసమీకరణకు తరలించడంతో ప్రయాణీకులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. పల్లె ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి ఆర్టీసీ బస్సు వస్తుందని వేచిచూసిన కళాశాల, పాఠశాల విద్యార్థులకు 11 గంటలు దాటినా ఆర్టీసీ బస్సు జాడ కన్పించకపోవడంతో అత్యధిక విద్యార్థులు బుధవారం కళాశాల, పాఠశాలకు వెళ్ళని పరిస్థితి ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో ఆటోలు అందుబాటులో వుండటంతో విద్యార్థులు, ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయించి కళాశాల, పాఠశాలకు చేరుకొన్నారు. కొన్ని గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా ప్రయాణీకులు, విద్యార్థుల నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేశారు. చిత్తూరు వన్ డిపో నుండి మదనపల్లిలో జరిగిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశానికి 30 ఆర్టీసీ బస్సులు తరలివెళ్ళాయి. ఈ డిపో నుండి ఆర్టీసీ బస్సులు తరలివెళ్ళడంతో యాదమరి, బంగారుపాళ్యం, కాణిపాకం, ఐరాల, గుడిపాల మండలాల మీదుగా తిరిగే ఆర్టీసీ బస్సులు బుధవారం తిరగలేదు. అలాగే చిత్తూరు టు డిపో పరిధిలో అత్యధికంగా దూర ప్రాంత సర్వీసులు వుండటంతో డిపో అధికారులు కొన్ని దూర ప్రాంత సర్వీసులు బుధవారం నడుపలేదు. పాలసముద్రం, గంగాధరనెల్లూరు, పెనుమూరు, పూతలపట్టు మండలాల మీదుగా నడిచే అత్యధిక గ్రామీణ సర్వీసులు బుధవారం నడవని పరిస్థితి ఏర్పడింది. చిత్తూరు టు డిపో నుండి సైతం మదనపల్లిలో జరిగిన సిఎం వైస్ జగన్ బహిరంగ సభకు 30 ఆర్టీసీ బస్సులు వెళ్ళినట్లు తెలిసింది. అలాగే పలమనేరు, కుప్పం, పుంగనూరు డిపోల నుండి మరో 60సర్వీసులుమదనపల్లిలోజరిగిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభకు జనసమీకరణ చేసుకొని వెళ్ళడంతో ఈ ప్రాంతాల్లో సైతం ప్రయాణీకులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

## ప్రత్యేక ప్రతిభావంతుల పరికరాలకు దరఖాస్తులు

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రత్యేక ప్రతిభావంతులకు గురువారం స్థానిక బాలుర హైస్కూల్‌లో అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని మండలాలతో పాటు వి.కోట మండలంలోని 18 ఏళ్లలోపు వారికి వీల్ ఛెయిర్లు, ట్రై సైకిల్, క్రచెస్, సిపి ఛెయిర్, వినికిడి యంత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను అభ్యర్థులు సదరం, ఆధార్, రేషన్‌కార్డు నకళ్లు, పాస్‌పోర్టు ఫోటోలు రెండు, కుల ధృవీకరణ పత్రంతో హాజరు కావాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## రైతులకు రాయితీ డ్రిప్ పరికరాలు పంపిణీ

రామకుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త



ఉద్యానవన శాఖ అధ్వర్యంలో రైతులకు రాయితీ డ్రిప్ పరికరాలను రామకుప్పంలో సర్పంచ్ మురళి, ఉద్యానవన అధికారిణి డింపు ప్రియ, ఆర్‌బికె అధికారి మధురవాణి పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్ఒ మాట్లాడుతూ తెలిపారు. పరికరాలు అవసరమైన రైతులు తమ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బోరు సర్వీసు, ఫోన్ నెంబరు తదితర వివరాలు అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఐదు ఎకరాలు లోబడి ఉన్న వారికి 90శాతం రాయితీ అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి యువరాజు, డిసిఓ కుమార్, ఇంజనీరు భాస్కర్ రామారావు, చరణ్, వార్డు సభ్యులు అబ్దుల్, కృష్ణప్రసాద్, గోపీకృష్ణ, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు పత్రాలు అందజేత

గుడిపాల, నవంబర్ 30 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీలాపల్లి ఆర్‌బికెలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి రత్నప్రసాద్ రైతులకు ఈ-క్రాప్ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చేలా పంటలఉు సాగుచేయాలన్నారు. ఇందుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులు ఆర్‌బికే కేంద్రాల్లోని సిబ్బంది ద్వారా పొందవచ్చునన్నారు. పంట సాగు చేసిన రైతుకు పంట నష్టం సంభవిస్తే ప్రభుత్వమే పంట నష్టం చెల్లిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ మాధవి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఈజ్ ఆఫ్ లీవింగ్-2022 సర్వేలో భాగస్వాములు

**- కమిషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపు**



చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:

నివాసయోగ్య నగరాల ఎంపికలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న 'ఈజ్ ఆఫ్ లివింగ్-2022 సర్వేలో నగర ప్రజలు భాగస్వాములు కావాలని కమీషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపునిచ్చారు. ఈజ్ ఆఫ్ లివింగ్-2022 సర్వే పురస్కరించుకొని బుధవారం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా ఉత్తమ నివాసయోగ్య నగరాలను ఎంపిక చేస్తోందన్నారు. ఈ పోటీల్లో చిత్తూరు నగర పాలక సంస్థ పాల్గొంటుందన్నారు. నగర ప్రజలు సౌకర్యవంతంగా జీవించడానికి అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ శాఖలు, నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. నగర ప్రజలకు పౌర సేవలను వార్డు సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే నగరంలో ఆహ్లాదరక వాతావరణం నెలకొల్పడానికి పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే కాలుష్య నివారణ కోసం నగర కూడళ్ళలో ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోడ్ల వెంబడి పచ్చదనం నెలకొనేలా మొక్కలు నాటడం, ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరిస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు ఈ సర్వేలో పాల్గొని చిత్తూరు నగరంకు ఉత్తమ ర్యాంకు వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివరాలకు నగర పాలకసంస్థ ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో చూడాలని ఆమె కోరారు.

## డిప్యూటీ సిఎంకే ఆర్టీసీ ఝలక్

**- రెండు రోజులకే ఆగిన వనదుర్గాపురం బస్సు సర్వీసు**

పాలసముద్రం, నవంబర్ 30 ప్రభాతవార్త:

చిత్తూరు ఆర్టీసీ-2 డిపో అధికారులు డిప్యూటీ సిఎం నారాయణస్వామికే ఝలక్ ఇచ్చారు. నాలుగు రోజుల క్రితం డిప్యూటీ సిఎం నారాయణస్వామి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించిన వనదుర్గాపురం-చిత్తూరు బస్సు సర్వీసు బుధవారం నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిత్తూరులోని కళాశాలలు, పాఠశాలలకు వెళ్ళడానికి సిద్ధమై వనదుర్గాపురం బస్‌స్టాప్‌కు చేరుకొని వేచిచూసిన విద్యార్థులకు ఉదయం 10 గంటలకైనా బస్సు జాడ కన్పించలేదు. దీంతో అక్కడికి చేరుకొన్న తల్లిదండ్రుల విద్యార్థులు ఆటోలు మాట్లాడి విద్యార్థులను కళాశాలలు, పాఠశాలలకు పంపారు. మదనపల్లిలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభకు బస్సును తరలించడంతో సర్వీసును బుధవారం రద్దు చేసినట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

# భూమి ఒకరిది.. పరిహారం మరొకరికి !!

**- మండల కార్యాలయం ఎదుట బాధితులు.. దళిత నేతల ధర్నా**

శాంతిపురం, నవంబర్ 30 ప్రభాతవార్త

గతంలో తవ్విన హంద్రీ-నీవా కాలువల కోసం పేద రైతులు భూములు కోల్పోతే ఆ భూములు తమవేనని కొంతమంది నమోదు చేయించుకుని సుమారు 14లక్షల రూపాయల పరిహారంను పొందారు. దాదాపు ఐదేళ్లుగా బాధితులు అధికారులు చుట్టూ తిరుగుతున్నా వారికి న్యాయం జరగకపోవడంతో బుధవారం బాధిత రైతులు, దళిత నేతలు మండల కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసంఘటనకు సంబంధించి బాధితుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని కర్లగట్ట గ్రామానికి చెందిన మునెమ్మ,



చౌడప్పలకు 1/2ఎఫ్ సర్వే నెంబరులో 1.35ఎకరాల భూమి ఉంది. అయితే గతంలో వీరి భూములు 30 సెంట్ల మేర హంద్రీ-నీవా కాలువల కోసం భూసేకరణ చేశారు. అయితే వీరికి నేటికీ పరిహారం అందలేదని పేర్కొన్నారు. కాలువలకు సర్వే చేసిన సమయంలో కర్లగట్టకు చెందిన వెంకటప్ప, చిన్నస్వామి, రామప్ప అనే వ్యక్తులు తమ భూమిని వారు కోల్పోయినట్లు నమోదు చేయించుకున్నాం న్నారు. సదరు సర్వేనెంబరుతో వారికి ఎలాంటి సంబంధం లేద న్నారు. ఈ విషయంగా 2017లోనే అప్పటి తహశీల్దార్‌కు, 2018లో సబ్ కలెక్టరుకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు తమకు న్యాయం జరగలేదని వాపోయారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఉప తహశీల్దార్‌కు వినతిపత్రంఅందించారు. మాలమహానాడురాష్ట్రఉపాధ్యక్షుడు కె.కన్నన్, జిల్లాఅధ్యక్షుడుకందస్వామి, అంబేద్కర్, బాధిత రైతులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సిఎంను కలిసిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని తూర్పురాయలసీమ పట్టభద్రుల వైకాపా అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి మర్యాద పూర్వకం గా కలిశారు. 4వవిడత విద్యాదీవెన నిధులు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బుధవార అన్న మయ్య జిల్లా మదనపల్లెకువిచ్చేసిన సందర్భంగా సిఎంను శాలువాతో సత్కరించారు.

## పాఠశాల పనులు పరిశీలన

వాకాడు, నవంబర్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న వాకాడులోని బుధవారం ఎస్‌ఏ ఎల్‌సి ఉన్నత పాఠశాలలో జరు గుతున్న నాడు నేడు పథకం ద్వారా పాఠశాల నిర్మాణ పను లను పంచాయితీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు నేడు పథకం ద్వారా పాఠశాల భవనాలు రూపురేఖలు మారాయని అందులోని భాగంగా వాకాడులో నిర్మిస్తున్న ఎస్‌ఏఎల్‌సి ఉన్నత పాఠశాల భవనంకు సుమారు ఒక కోటి 20 లక్షల రూపాయిలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం నాణ్యమైన పనులతో జరుగుతుందని అన్నారు. వాకాడుఉన్నత పాఠశాలతో పాటు ప్రైమరీ పాఠశాలలో కూడా నాడు నేడు ద్వారా పనులు జరుగుతున్నాయనిఅన్నారు. ఆయన వెంట వాకాడు ఇన్చార్జ్ పంచాయితీ ఇంజనీర్ విజయ నంద దయాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, వర్క్స్ ఇన్స్పెక్టర్ జగదీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భూ హక్కు పత్రాల పంపిణీ

వాకాడు, నవంబర్ 30, ప్రభాతవార్త



వాకాడు జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ చేతుల మీదుగా బుధవారం చిల్లకూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలోని పేదలకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. గూడూరు నియోజక వర్గం పరిధిలోని చిలుకూరు తహశీల్దార్ కార్యాల యం ఆవరణంలోని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు అధ్యక్షతన, గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోట వాకాడు చిట్టమూరు చిలుకూరు గూడూరు మండలాల వైఎస్‌ఆర్సిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి, వాకాడు వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, వాకాడు మండల వైసిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేరేనా

**- లబ్దిదారులకు తప్పని ఎదురుచూపులు**

ఓజిలి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి రేతికి తాళాలు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడంతో పేదలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే మంల వ్యాప్తంగా ఓజిలి, ఆరిమేనిపాడు, మాచవరం, కురుగొండ, వజ్జావారి పాలెం, సగుటూరు తదితర గ్రామాల్లో ఇళ్ల లేని నిరుపేదలకు అధికారులు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలిచ్చారు. అలాగే వారికి ఇళ్లు మంజూరు చేశారు. పలుచోట్ల ప్రభుత్వ స్థలాల్లో లేఅవుట్లు వేసి పట్టాలిచ్చారు. దీంతో సొంతింటి కల నెరవేరుతుందని పేదలు ఎంతో ఆశపడ్డారు. అయితే దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు గడిచినా



ప్రభుత్వం మంజూరు చేసిన పలు లేఅవుట్లల్లో ఇంతవరకు ఎలాంటి వసతులు కల్పించలేదు. విద్యుత్, రోడ్లు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో అక్కడ పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోతున్నాయి. దీంతో పేదలకు ఇచ్చిన పట్టాలలో ఇంటి నిర్మాణం సాధ్యమేనా అనే సందేహాన్ని లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**త్వరగా పూర్తి చేస్తాం**

ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపించి అనుమతులు వచ్చిన తర్వాత ఇళ్లు లేని నిరుపేదలకు పక్కాగృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తామని హౌసింగ్ ఏఈ శివప్రతాప్ తెలిపారు.

## మోటార్‌సైకిల్ బోల్తా -ఇద్దరికి తీవ్రగాయాలు

నాయుడుపేట రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త:

నాయుడుపేట మండలంలోని బిరదవాడ సమీపంలో జాతీయ రహదారిపై మోటార్‌సైకిల్ బోల్తాపడి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. సూళ్ళూరుపేటకు చెందిన కార్తీక్, అశోక్‌కుమార్ అనే ఇద్దరు యువకులు మోటార్‌సైకిల్‌పై నాయుడుపేటకు వచ్చి పనులు పూర్తిచేసుకొని తిరిగి స్వగ్రామమైన సూళ్ళూరుపేటకు వెళుతుండగా మార్గమధ్యలో బిరదవాడ-శ్రినివాసపురం వద్ద ముందుగా వెళుతున్న లారీని క్రాస్‌చేయబోయి ప్రమాదవశాత్తు అదుపుతప్పి మోటార్‌సైకిల్ బోల్తాపడింది. దీంతో కార్తీక్, అశోక్‌కుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ప్రయాణికులు గుర్తించి క్షతగాత్రులను 108లో చికిత్సనిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## దుగరాజపట్నంలో సివిల్ రైట్స్ డే

వాకాడు, నవంబర్ 30, ప్రభాతవార్త



వాకాడు మండలం దుగ్గ రాజపట్నం గ్రామం లోని బుధ వారం సివిల్ రైట్స్ డే కార్యక్రమంను నిర్వహించారు. దుగ్గ రాజపట్నం గ్రామ సర్పంచ్ శ్రావణి ఆధ్వర్యంలో వాకాడు రెవెన్యూ ఇన్చార్జి తహశీల్దార్ సారంగపాణి, ఎంపిడిఓ గోపీనాథ్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సిబ్బంది, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇంచార్జి తహశీల్దార్ సారంగపాణి మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సమాజంలో జరిగే అన్ని విషయాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి ఉమామహేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, వైద్య అధికారి రామకృష్ణ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ సాయి ప్రియాంకకు ఘన సన్మానం

ఓజిలి, నవంబర్ 30, ప్రభాతవార్త



ఓజిలి మండల రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం. సాయి ప్రియాంక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ డి. లాజరస్, సిబ్బంది బుధవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఓజిలి మండలం రెవెన్యూ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. సాయి ప్రియాంక నెల్లూరు జిల్లా తెలుగు గంగ కాలువ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లాజరస్ మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారిని సాయి ప్రియాంక సమర్ధవంతంగా బాధ్యతలు చేపట్టారని ఆయన కొనియాడారు. ఆమె బదిలీపై వెళ్లడం బాధగా ఉన్న ఆమె ఏ జిల్లాలో ఉన్న ఏ మండలంలో విధులు నిర్వహించిన మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆర్ఐ విజయ్ కుమార్, మండల సర్వేర్ గోపిరెడ్డి, ఆర్ఐ సాయి ప్రియాంకని శాలువాతో ఘనంగా సన్మానించారు. వీఆర్‌ఓలు తలారిలు, విలేజ్ సర్వేర్లు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ బదిలీ వీడ్కోలు కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మహేష్, కంప్యూటర్ ఆపరేటర్, అశోక్, విఆర్‌ఓలు దిలీప్ కుమార్, యోహాన్, తిరుపాల్, నాగరాజు, నిరంజన్, మస్తాన్, శ్రీనివాసులు, లక్ష్మయ్య, ప్రసన్న, వీఆర్‌ఏలు సాయి, శంకర్, నిరూపమా, విలేజ్ సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేర్ ఐఎస్‌టిలో బుధవారం గూంటూరు కు చెందిన డెవలప్‌మెంట్ ట్రీస్ అనే సాఫ్ట్‌వేర్ ప్రాడక్ట్ సంస్థ ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కంపెనీ సిఇఓ దగ్గుబాటి శ్రావణ్ అతని బృందం విచ్చేశారు. వారు ముందుగా కంపెనీ గురించి విద్యార్దులకు వివరించారు. 2020 సంవత్సరంలో గుంటూరులో కంపెనీని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తమ కంపెనీలో 145 మంది సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్ పనిచేస్తున్నారని చెప్పారు. మరి కొంతమంది ఇతర దేశాల్లో పనిచేస్తున్నారని వివరించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు 314 మంది విద్యార్దులు



హాజరయ్యారు. వీరికి ముందుగా ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 125 మంది విద్యార్దులు ఎంపికయ్యారు. అనంతరం బృంద పరీక్షలు నిర్వహించారు. అనంతరం టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారికి హెచ్.ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 45 మంది విద్యార్దులు ఎంపికయ్యారు. వీరికి వార్షిక వేతనం 3.5 లక్షలగా ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్.డాక్టర్.వి.విజయకుమార్ రెడ్డి, మాట్లా డుతూ ఇప్పటికే తమ కళాశాల విద్యార్దులు ప్రముఖ బహుజాతి కంపెనీల్లో వేల మంది ఉద్యోగులు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. విద్యార్దులు పోటీ ప్రపచంలో ఎప్పటికప్పుడు తమ సాంకే తిక స్కిల్ ను మార్చుకొంటూముందుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణల ఎంపికల అధికారి డాక్టర్.ఎన్.కిషందర్ అధ్యాప కులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# లేబర్ బడ్జెట్ మేరకు అంచనాలు

- ఇళ్ళ నిర్మాణాల పనుల్లో తప్పనిసరిగా 90 రోజుల పనిదినాలు
- పక్కాగా సోషల్ ఆడిట్ : కలెక్టర్



చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కూలీలకు ఉపాధి పని దినాలు కల్పించాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ హరినారాయణన్ డ్వామా అధికారులతో ఉపాధి పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కూలీలకు పని దినాలు కల్పించి వారికి సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్వామా పిడి చంద్రశేఖర్ మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్దేశించిన పనిదినాల లక్ష్యం సాధించడం కష్టమవుతుందని, ఫిబ్రవరి, మార్చి నెలల్లో సాధారణ పనిదినాల కంటే ఎక్కువ పనిదినాలను కూలీలకు కల్పించడానికి చర్యలు తీసుకొంటామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఛానెళ్ళ పునర్‌నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే ఇళ్ళ నిర్మాణాల లబ్ధిదారులకు ఉపాధిలో తప్పనిసరిగా 90 రోజులు పని దినాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ ఏడాది మండలానికి ఒక అమృత్ సరోవర్ పనులు చేపట్టడం జరిగిందని వచ్చే ఏడాది జిల్లాలో 75 అమృత్ సరోవర్ పనులు చేపట్టేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 15వ తేదీలోపు గ్రామ సభలు నిర్వహించి ప్రాధాన్యత పనులను గుర్తించాలన్నారు. పనులు చేపట్టడంలో వెనుకంజ వున్న ఎపిడిలతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. అలాగే ఉపాధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్‌ను పక్కాగా నిర్వహించి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిడిలు ఉమావాణి, సుబ్రమణ్యం, వరప్రసాద్, వెంకటరత్నం, శోభన్‌బాబు, శ్రీనివాసులు, సునీల్ కుమార్, భాగ్యలక్ష్మి, గంగాభవానీ, చిన్నరెడ్డప్ప, ప్రియదర్శిని, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తుపై ముక్తకంఠంతో ఖండన

దోషులపై కఠిన చర్యలకు ప్రతిపక్షాలు డిమాండ్



చంద్రగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త:చంద్రగిరిలో గంజాయి మత్తుపై ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలకు విద్యార్థులను బలిపశువులుగా మార్చడం వంటి చర్యలపై ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితులు ఎంతటి వారైనా వదలిపెట్టవద్దంటూ పోలీసులను ఆదేశించారు. ఈ నేపధ్యంలో స్థానికంగా పదిహేనేళ్ళ బాలికకు సిగరెట్ విక్రయించడంపై వివాదం చెలరేగింది. సదరు బాలిక సిగరెట్‌లో గంజాయి వినియోగిస్తున్నట్లు, ఎవరో బాలికను ఇందుకు బానిసగా మార్చినట్లు భావిస్తూ అన్ని వర్గాల నుండి ఆగ్రహజ్వాలలు ఎగసి పడుతున్నాయి. బిజెపి ఆధ్వర్యంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ నిఘా వర్గాలు పోలీసులు కనీసం ఎంఎల్‌ఏ ఆదేశాలతోనైనా స్పందించి నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఐ జిల్లా సభ్యుడు ఎన్.శ్రీరాములు ఆధ్వర్యంలో టవర్ క్లాక్ నుండి పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్ళి గంజాయి స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఐ హిమబిందు, ఎస్ఐ వంశీధర్‌కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా శ్రీపద్మావతీ బాలికల జడ్పీ హైస్కూల్ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో హెచ్ఎం వెంకటనారాయణ చౌదరి, విద్యార్థినుల తల్లిదండ్రులతో కలసి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పాఠశాల ఎదుట పోలీసు వినతిపత్రం సమర్పించారు, బాలికల పాఠశాల, కళాశాల రెండింటిలో దాదాపు 1400 మంది విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్నట్లు వివరించారు. ఉదయం 9గంటలకు, సాయంత్రం 4 గంటలకు పోలీసు రక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా పాఠశాల ఎదుట గంజాయి విక్రయాలపై వస్తున్న ఫిర్యాదులతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేయాలని కోరారు. బిజెపి నాయకులు కె.వెంకటముని, మునిగంగిరెడ్డి, నరేష్‌కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం, వీడ్కోలు



రేణిగుంట, నవంబరు 30 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బుధవారం ఉదయం ఘనంగా స్వాగతం లభించింది. తిరుగు ప్రయాణంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి జగనన్న అన్నమయ్యజిల్లా మదనపల్లెలో విద్యా దీవెన జూలై, సెప్టెంబరు 2022 సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు వారి తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకున్నారు. ఆయనతో పాటు మంత్రులు మేరుగ నాగార్జున, బొత్స సత్యనారాయణ వచ్చారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర భూగర్భ గనులు అటవీ విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ శిరీష, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు, ఎమ్మెల్సీ కల్యాణ చక్రవర్తి, సీఈవో ఈఎంసీ గౌతమి, జాయింట్‌కలెక్టర్ డి.కె.బాలాజీ, నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయనందారెడ్డి, బోర్డు మెంబరు పోకల అశోక్‌కుమార్, యం.ఆర్.సి.రెడ్డి, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, తిరుపతి ఆర్డీవో కనక నరసారెడ్డి, ఎయిర్‌పోర్టు సీఎస్‌వో రాజశేఖర్, ఎయిర్‌పోర్టు అసిస్టెంట్ కమాండెంట్ శుక్ల, రేణిగుంట తహసీల్దార్ శివప్రసాద్ తదితరులుస్వాగతం పలికారు. అనంతరం ఆయన హెలికాప్టర్‌లో మదనపల్లి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమాలు ముగించుకుని అదే హెలికాప్టర్‌లో రేణిగుంట చేరుకుని ప్రత్యేక విమానంలో రాజకీయ, అధికార, అనధికార ప్రతినిధులు వీడ్కోలు పలుకుతుండగా బయలుదేరి వెళ్లారు.

## స్విమ్స్ ఆంకాలజీలో అరుదైన ఆపరేషన్



తిరుపతినగరం, నవంబర్ 30 ప్రభాతవార్త : స్విమ్స్ ఆసుపత్రి నందు నెల్లూరు జిల్లా, కలువాయి మండలం, దాచూరి గ్రామానికి చెందిన ఎం. సురేఖ (19) ఛాతీ కండరాల నుండి మెడలోనికి వ్యాపి ంచిన 5 కేజీల క్యాన్సర్ కారక గడ్డను తొలగించడం జరిగిందని డైరెక్టర డాక్టర్ బి.వెంగమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ సర్జికల్ అంకాలజీ విభాగం వైద్యులు క్లిష్టమైన 5 కేజీల గడ్డను అత్యంత ఆధునిక పద్ధతి ద్వారా ఈ ఆపరేషన్‌ను ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం మరియు టిటిడి ప్రాణదాన పథకం ద్వారా సుమారు 3లక్షల రూపాయల వ్యయంతో చేయడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్‌కు వైద్యులు పది గంటల పాటు శ్రమించి గడ్డను తొలగించాని, వైద్యులను ఆమె ప్రత్యేకంగా అభనందించారు. సర్జికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో ల్యాప్రో స్కోపి ద్వారా సర్జరీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్ర, డాక్టర్ మణిలాల్, డాక్టర్ నగేష్, డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ వినోదిని, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ నాగతేజ, డాక్టర్ వినయ్‌ను పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడు సస్పెండ్

దొరవారిసత్రం, నవంబర్ 30 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండలం ఆనేపూడి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పసల పరంధామయ్యను సస్పెండ్ చేస్తూ బుధవారం తిరుపతి డిఇఓ వి.శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాలికలపై లైంగిక వేధింపులు, వికృత చేష్టలు చేస్తున్న కీచక ఉపాధ్యాయుడిపై దొరవారిసత్రం విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన నివేదికను డిఇఓకు సమర్పించారు. ఈ మేరకు బుధవారం సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.

## చైర్మన్ సుబ్బారెడ్డికి మహారాష్ట్ర భక్తుల సన్మానం



తిరుమల, నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి: ఆస్థానమండపంలో మహారాష్ట్ర భక్తబృందం పారాయణం చేసింది. ఈ భక్తబృందం పారాయణాన్ని తిలకించిన టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కళాకారులు తమ సాంప్రదాయంతో వీణను చేతికిచ్చి, తలపాగా చుట్టి సన్మానించారు.

## అన్నదమ్ముల మధ్య ఆస్తి గొడవలు...ఒకరికి కత్తిపోట్లు



రేణిగుంట,నవంబరు 30 ప్రభాతవార్త: రేణిగుంట మండలం కరకంబాడిలో అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి గొడవలు చిలికి చిలికి గాలి వానగా మారి చివరకు కత్తితో దాడి వరకు వెళ్లింది. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు.. కరకంబాడికి చెందిన మునిసిద్దులు, నారాయణస్వామి, భాస్కర్‌ల మధ్య గత కొద్ది కాలంగా ఆస్తి గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి మధ్య గొడవ కత్తి దాడి వరకు వెళ్లింది. అదే గ్రామానికి చెందిన రవికుమార్, శివకుమార్ ప్రేరేపించడంతో ముని సిద్ధులు నారాయణస్వామి, భాస్కర్‌లపై కత్తితో దాడి చేశాడు. గాయపడిన వారు రుయాలో చికిత్స పొందుతున్నారు. మునిసిద్దులకు స్వల్పంగా గాయపడడంతో చికిత్స తీసుకుంటున్నాడు. రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కెమెరాల దొంగ అరెస్టు

15లక్షల విలువ చేసే 12 కెమెరాలు స్వాధీనం



తిరుపతి క్రైం, నవంబర్ 30 ప్రభాతవార్త : తిరుపతి పరిసర ప్రాంతాలలో ఫోటో స్టూడియోలో కెమెరాలు దొంగతనం చేస్తున్న దొంగను ఈస్ట్ పోలీసులు అరెస్ట్ చేసారు. సిఐ శివప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలో ఫోటో స్టూడియోలలో కెమెరాలు చోరి అవుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయి. దొంగపై నిఘా ఉంచారు. నిందుతుడు వెలగచర్ల గ్రామం, వైఎస్ఆర్ కడప జిల్లా చెందిన నెల్లూరు పవన్ (21) పద్మావతి కళ్యాణ మండపం వద్ద ఎస్ఐ నాగేంద్ర బాబు అరెస్టు చేశారు. నిందితుడు వద్ద నుంచి 15 లక్షల విలువచేసే 12 కెమెరాలు రెండు లైట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని రిమాండ్‌కి తరలించినట్లు సిఐ తెలిపారు.

## కాలభైరవునికి విశేష అభిషేకాలు పూజలు



శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్రపాలకుడు కాలభైరవస్వామికి విశేష అభిషేకాలు జరిపించారు. తరువాత విశేష అలంకారాలు జరిపారు. ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో కాలభైరవుని పల్లకి సేవను ఆలయం లోపల కన్నుల పండువగా నిర్వహించారు.ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్ పెక్టర్ సురేష్‌రెడ్డి పర్యవేక్షించారు.పల్లకి సేవలో స్థానికులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య!

తిరుపతి క్రైం, నవంబర్ 30 ప్రభాతవార్త : తిరుపతి నగరంలో స్థానిక ఆర్సి రోడ్‌లో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈస్ట్ సిఐ శివప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్‌సిరోడ్ రైల్వే అండర్ బ్రిడ్జి గేట్ మెన్ రూం వద్ద గుర్తు తెలియని సుమారు 45 సంవత్సరాలు వయస్సు కలిగిన వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి ఎస్ఐ నాగేంద్రబాబు చేరుకుని పరిశీలించారు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు కనబడలేదు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఈస్ట్ సిఐ 9440796748, 9440796749 సమాచారం ఇవ్వాలని కోరారు.

## కాళంగి వంతెన కన్నీరు

- శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే వారు లేరు



సూళ్లూరుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త : ప్రభుత్వాలు మారుతున్నాయ్. పాలకులూ మారుతున్నారు. బ్రిటీష్ హయాంలో నిర్మించిన శ్రీచెంగాళమ్మ ఆలయం సమీపంలోని కాళంగినది వంతెన శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. తరతరాలుగా కాళంగి నదిపై ఉన్న ఈ వంతెన అందరికీ సేవలందిస్తోంది. బ్రిటీష్ హయాంలో నిర్మించిన ఈ వంతెనకు అప్పుడప్పుడు చిన్నపాటి మరమ్మ తులు చేసి వినియోగంలోకి తీసుకొస్తున్నారే గాని దీని స్థానంలో ప్రత్యామ్నాయంగా మరో బ్రిడ్జి నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. హామీలు, ప్రకటనలు చేస్తున్నారే తప్ప అసలు కార్యరూపం దాల్చే ప్రయత్నాలు భవిష్యత్‌లో అయినా జరుగుతాయా అన్నది సందేహమే. ఈ వంతెన శిథిలావస్థకు చేరుకొని సుమారు 30 సంవత్సరాలు అవుతోంది. అప్పట్లో జీఎన్‌టి రోడ్డులో ప్రయాణించే వారికి ఈ వంతెనే ఆధారంగా ఉండేది. తర్వాత బైపాస్‌రోడ్డు నిర్మాణం కావడం, కాళంగి నదిపై మరో వంతెన రావడంతో అసలు ఈ వంతెన గురించి పట్టించుకునే వారే లేకుండాపోయారు. కానీ పట్టణంలోకి రావాలంటే మాత్రం ఈ వంతెనే ప్రధాన మార్గం. బ్రిటీష్ హయాంలో నిర్మించారు కాబట్టి శతాబ్దం గడిచినా ఇప్పటికీ ఈ వంతెన ఉపయోగంలోనే ఉంది. గతంలో ఈ వంతెన స్థానంలో మరో వంతెన నిర్మించాలని ప్రయత్నాలు జరిగాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వంతెన నిర్మాణం జరుగుతుందని సూళ్లూరుపేటలో బహిరంగ సాక్షిగా ప్రకటించారు. తర్వాత ఏమైందో ఏమో గాని అది కార్యరూపం దాల్చలేదు. తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు సైతం ఇక్కడి పర్యటనలో కాళంగి నదిపై వంతెన నిర్మిస్తామని హామీలైతే ఇచ్చారే గాని అది అమలు కాలేదు. ప్రస్తుతం కాళంగి నదిపై వంతెన నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారని ప్రచారం జరుగుతోంది. కానీ అది ఎంత వరకు నిజమో వెల్లడి కాలేదు. దీంతో కాళంగినదిపై ఉన్న ఈ వంతెన మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. తరతరాలుగా అందరికీ సేవలు అందిస్తూ ఎప్పుడు పడిపోతుందో తెలియకుండా కాళంగినది వంతెన కన్నీరు పెడుతోంది. కాళంగినది కన్నీటిని అడ్డుకునేందుకు ఇప్పటికైనా నేతలు స్పందించి ప్రత్యామ్నాయం చూపిస్తే బావుంటుందని సూళ్లూరుపేట ప్రజలు కోరుతున్నారు.

## 15 యేళ్లు పైబడిన పిల్లలకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి : కలెక్టర్

తిరుపతిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త: జిల్లాలో 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు వేలిముద్రలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయించాలని, నవజాతి శిశువులకు ఆధార్ అనుసంధానమైన జనన ధ్రువీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ తొలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం కాకుండా మిగిలిపోయినవారందరూ ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ అప్‌డేట్‌కు డిసెంబర్ 31 వరకు మాత్రమే ఉచితమని పేర్కొన్నారు. ప్రసవాలు జరిగే అన్ని ఆసుపత్రులలో నవజాతి శిశువుల జాబితా సిద్ధం చేసి, సి.ఎస్.సి ఆఫరేటర్‌తో మ్యాపింగ్ చేసి, ఆధార్‌తో అనుసంధానమైన జనన ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఆధార్‌కు సంబంధించి ఎవరైన మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడునని, ఆధార్ కేంద్రాలలో పని చేసే సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని సూచించారు. 2011 నుండి 2016 మధ్యలో ఆధార్‌కార్డు తీసుకున్నవాళ్ళు అందరూ ఆధార్ కేంద్రంను సందర్శించి గుర్తింపు రుజువులు సమర్పించి రూ.50 రుపాయాలు చెల్లించి అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. లెప్రసీ వ్యాధిగ్రస్తులు, విభిన్నప్రతిభావంతులకు ఆధార్ కేంద్రాలకు రాలేనివారికి ప్రభుత్వ పథకాలు అందేలా ఆధార్‌కార్డు కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆధార్ కేంద్రాలలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవలు కొరకు నిర్ణీత రుసుం పట్టిక ప్రదర్శించాలన్నారు. ఆధార్ పొంది 10 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ సంబంధిత రుజువుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో ఆధార్ మానిటరింగ్ కమిటీల ఏర్పాటు డిసెంబర్ నెల ఆఖరికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధార్ సేవలకు సంబంధించిన సందేహాల నివృత్తి, సహాయం కొరకు టోల్‌ఫ్రీ నెంబర్ 1947కు కాల్ చేసి సమాచారం పొందవచ్చునని తెలిపారు. అనంతరం ఆధార్ గోడ పత్రికను అధికారులతో కలిసి కలెక్టర్ విడుదల చేసారు. ఈ సమావేశంలో డిఆర్వో శ్రీనివాసరావు, యుఐడిఎఐ ప్రతినిధి భాస్కర్, డిపిఓ రాజశేఖర్‌రెడ్డి, డిఆర్‌డిఏ పి.డి. జ్యోతి, అడిషనల్ డిఎంహెచ్ఓ అరుణసులోచనదేవి, డిఇఓ శేఖర్‌లు పాల్గొన్నారు.

## ఎర్రమరెడ్డిపాళెంలో ఎమ్మెల్యే బియ్యపుకు నీరాజనాలు



రేణిగుంట, నవంబరు 30 ప్రభాతవార్త: తూకివాకం పంచాయతీలోని ఎర్రమరెడ్డి పాళెం తదితర ప్రాంతాల్లో గడప గడపకు ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డితో కలసి బుధవారం ఇంటింటికి తిరిగారు. ఏ గడప వద్దకు వెళ్లినా ప్రజలు ఆయనను ఆప్యాయంగా ఆహ్వానించారు. గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రజా సేవలో దూసుకుపోతున్నారన్నారు. జన హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆయన ఓడించడం ఎవరితరం కాదన్నారు. గడప గడపకు తిరిగిన వారిలో వైకాపా ఇన్‌చార్జి పార్థసారధి, జడ్పీటీసీ సంధ్య, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, వైకాపా రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నాగేషం, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, మైనారిటీ నేతలు షబీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త గురజాడ అడుగుజాడల్లో నడుద్దాం



తిరుపతి,నవంబర్ 30 ప్రభాతవార్త: సంఘ సంస్కర్త ,మహిళాభ్యుదయం కోసం కృషి చేసిన గురజాడ అప్పారావు అడుగుజాడల్లో నడిచి సమాజసేవకు అంకితంకావాలని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి పిలుపునిచ్చారు. గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో గురజాడ చిత్రపటం ఉంచి పుష్పాంజలి ఘటించారు. కన్యాశుల్కం నాటకంతో బాల్యవివాహాలను అడ్డుకోవడం, మూఢనమ్మకాలు ఆచారాలకు స్వస్తిపలకడం మనుషులంతా ఒక్కటేనని చాటిచెప్పారన్నారు. మహనీయుని ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు కెఎన్ రాజ, కవిత, టి.సుబ్రమణ్యంరెడ్డి, రాజశేఖర్, చంద్రారెడ్డి, ఈశ్వరయ్య, రామిరెడ్డి పాల్గొన్నారు.

# కుటుంబానికి దూరమై..మృత్యువుగా దగ్గరగా!

-మనోధైర్యమే వారికి ఆత్మస్థైర్యం

-నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త : 'మనోధైర్యం నూరిపోసి బతుకుపై ఆశను తట్టిలేపుతూ మేమున్నామంటూ ఏర్పేడు సమీపంలోని ఓఆస్పత్రి హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుని పునరుజ్జీవనాన్ని ప్రసాదిస్తోంది. క్షణం సుఖంకోసం కొందరు నిండు నూరేళ్ల జీవితానికి చేతులారా నిప్పటించుకుని దహించేసుకుంటున్నారు. జరగాల్సిన ఘోరం జరిగిపోయాక.. అంధకారం అలముకున్న భవిష్యత్తులో బతికేది ఇంకెన్నాళ్లంటూ రోజులు లెక్కపెట్టుకుంటూ బతికేస్తున్నారు. ఏర్పేడు సమీపంలో ఉన్న 'డేవిడ్ లూయిస్ రీస్' అస్పత్రిలో హెచ్ఐవి, ఎయిడ్స భాధితుల సంరక్షణ కేంద్రంలో వైద్యసేవలందుకుంటున్న హెచ్ఐవి భాధితులుకు అందిస్తున్న వైద్యసేవలను తెలుసుకుందాం. ఆస్పత్రిలో బతుకుజీవనం గడుపుతూ కాలం వెళ్లదీస్తున్న రోగులను పలకరిస్తే ఎవ్వరికైనా కళ్లు చెమ్మగిల్లక తప్పదు. కొందరు రోగులు తాము తెలియక చేసిన తప్పులను సరిదిద్దుకునే అవకాశం లేదంటూ కన్నీరుమున్నీరుగా విలపించడం మనకు కనిపిస్తుంది. కుటుంబసభ్యులు దూరమై, కన్నప్రేమను చంపుకోలేక కాలం వెళ్లదీస్తున్న తమల్ని చూసేందుకు ఎవ్వరు రావడం లేదంటూ వారు పేర్కొంటున్న మాటలు మనసుకి ఎంతో బాధకల్గిస్తాయి. దీంతో ప్రతి నెలా వైద్యసేవలందుకుంటున్న హెచ్ఐవి రోగులు వైద్యులు, అక్కడి సిబ్బందితో మమ్మల్ని బతికించే మందులు ఎప్పుడు కనిపెడతారు సార్..?అంటూ పేర్కొంటుంటారు. ఓదశలో సార్..ఎయిడ్స్ రోగాన్ని పూర్తిగా నయం చేసే మందు లేదంటగదా.. ఇంకెప్పటికీ మమ్మల్ని బతికించే మందులు కనిపెడతారు.. మాబతుకులు సగంలోనే ఆరిపోవాలా? అంటూ అమాయకంగా ప్రశ్నించడం గమనిందగ్గ విషయం. నేడు మమ్మల్ని పట్టించుకునే వారు లేకపోయినా బతుకుమీద ఆశతో కాలం వెళ్లదీస్తున్న వారు కొంతమంది మనకు కనిపిస్తారు. కన్నబిడ్డలకు దూరమై వారు ఆస్పత్రికి వచ్చినపుడు మనసు ఎంతో బరువుతో ఉంటుంది. జీవింతో నాలాంటి తప్పులు ఎవ్వరు చేయరాదంటూ పేర్కొంటున్న వారి మాటలు మనకు వినిపిస్తాయి. పొట్టకూటికోసం పడుపు వృత్తిని నమ్ముకుని జీవితాన్ని గుదిబండలు చేసుకున్న వారు మరొకొందరు.. ఇలా ఎందరో ఎయిడ్స్ భూతాన్ని భుజాన మోసుకుంటూ బతుకీడుస్తున్నారు.గత మూడు దశాబ్దాలుగా ప్రపంచ మానవాళికి పెనుసవాలుగా మారిన ఎయిడ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను దుఃఖసాగరంలో ముంచివేసింది. చాపకిందనీరులా విస్తరిసున్న ఎయిడ్స్ వ్యాధి నుంచి భావితరాలను కాపాడేందుకు ప్రభుత్వం కోట్లాదిరూపాయలను ఖర్చుపెట్టి చేస్తున్న ప్రచారాలు ఏమాత్రం ఆశాజనక ఫలితాలను తీసుకురాలేకపోతున్నాయి. ఎయిడ్స్ రోగుల పట్ల సమజాంలో వివక్ష భూతం కూకటివేళ్లతో బలంగా నాటుకుని కూర్చుంది. ఎయిడ్స్ అంటువ్యాధి కాదంటూ వైద్యశాస్త్రం గొంతెత్తి అరుస్తున్నా సమాజం ఎయిడ్స్ రోగులను చూసి ఆమడ దూరం పారిపోతుంది. నేటి సమాజంలో హెచ్ఐవిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలు పాఠ్యపుస్తకాల్లో విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో పాఠ్యాంశాలను పొందుపర్చారు.

**డేవిడ్ లూయిస్ ఆస్పత్రి సేవలు వెలకట్టలేనివి..**

ఏర్పేడు సమీపంలో వెలసిన డేవిడ్ అండ్ లూయిస్ ఆస్పత్రి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు గత దశాబ్దకాలంగా చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ఎయిడ్స కంట్రోల్ సొసైటీ తల్లినుంచి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించే పిపిటిసిటి కార్యక్రమాన్ని అప్పగించింది. సిడి4కౌంట్‌తో సంబంధం లేకుండా జోనల్స్ స్థాయి పథకాన్ని నిర్వహించే భాధ్యతను అప్పగించింది.

## ఎస్‌జిఎస్ కళాశాలకు నాక్ ఎ గ్రేడ్



తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి: విద్యాప్రమాణాలు పాటించి, మెరుగైన వసతులు, సౌకర్యాల కల్పనలో ఎస్‌జిఎస్ కళాశాలకు నాక్ ఎ గ్రేడ్ గుర్తింపు లభించింది. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డిని అభినందించిన టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ సదాభార్గవి.

## కోటి రూపాయల విరాళం



తిరుమల దేవస్థానంచే న్విహిస్తున్న ప్రాణదాన ట్రస్టుకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన పిపి రెడ్డి ట్రస్టు పొన్నాల పర్వతాలరెడ్డి ఒక కోటి రూపాయల డిడిని టిటిడి ఇఓ ఎవి ధర్మారెడ్డికి అదించారు.

ప్రభాతవార్త- తిరుమల